**VISAKA INDUSTRIES LIMITED**® CIN: L52520TG1981PLC003072

**CORP OFF** : "VISAKA TOWER", 1-8-303/69/3, S.P. ROAD, SECUNDERABAD - 500 003.
TEL : +91-40-2781 3833, 2781 3835, www.visaka.co E-mail : vil@visaka.in

Ref: VIL/SEC/ST-EX/PressRelease/2020-21/35 Date: 21.08.2020

To,

| | |
|---|---|
| **National Stock Exchange of India Limited,**<br>Exchange Plaza, 5th Floor,<br>Plot No. C/1G Block, Bandra Kurla Complex,<br>Bandra (East), Mumbai – 400 051 | **BSE Limited,**<br>The Senior General Manager,<br>Listing Compliances, Floor 25, P. J. Towers,<br>Dalal Street, Mumbai – 400 001 |
| **Scrip Code – VISAKAIND** | **Scrip Code – 509055** |

**Sub: Press Release – Newspaper Publishing**

Dear Sir/s,

With reference to above, we enclose herewith copies of news coverage published today (21.08.2020) in Hindu Business Line and Eenadu (telugu).

This is for your information and records please.

Thanking you,

Yours faithfully,

for **VISAKA INDUSTRIES LIMITED**

**I SRINIVAS**
Vice President (Corporate Affairs)
& Company Secretary

Encl. a/a

# Visaka Industries to start work on Coimbatore plant by October

**V RISHI KUMAR**

Hyderabad, August 20

Visaka Industries Ltd is set to take up work on the proposed greenfield manufacturing plant near Coimbatore for its Vnext range of products by October.

"The project, aimed at strengthening its presence in the southern market, has been delayed by a few months due to the Covid-19 pandemic. However, we expect to take up work by October and complete it by next year," Vamsi Gaddam, Joint Managing Director of Visaka Industries, told *BusinessLine*.

The company's Vnext range of products — textiles and solar roofing solutions — has taken a hit in the first quarter of 2020-21. However, it expects business to pick up in the second half.

"The Covid-19 pandemic and subsequent lockdown have been challenging for the company. This is probably a once-in-a-lifetime disruption. However, despite this, the rural market has been doing well and we expect the second half of this fiscal to see increase in volumes," he said.



Vamsi Gaddam, JMD, Visaka Industries

## Demand growth

"During the lockdown phase, there has been increase in demand from some of the companies in the manufacturing sector, particularly those in the pharma sector, both for Vnext products and the Atum-based solar roofing products," he said.

"In just about a year, we have sold more than five lakh sq ft of solar fused roofs and the demand is set to go up further, particularly from the commercial and industrial segments. We are also innovating to offer a wider range of solutions. The product has been gaining traction in the US and some other markets," he said.

During the lockdown, over 1.9 lakh sq ft of buildings for Covid-19 care spread across 34 leading hospitals were constructed with 313 tonnes of Vnext products, he said.

## Innovative App

The company has developed an innovative app that serves as a single point interface for the Vnext range of products and solutions. All one has to do is to design what one wants through the app, order it and get it delivered at home, he said.

In the textiles business, Vamsi said, "It is one segment of the business that has been adversely affected due to the lockdown in Mumbai, where majority of the business gets transacted. However, we expect, demand to get back to normal in the second half."



కరోనా మహమ్మారి ప్రబలిన నేపథ్యంలో వైరసేలు, బ్యాక్టీరియాలను దరిచేరనివ్వని వస్త్రాలకు, వాటితో తయారు చేసిన వస్తువుల వైపు వినియోగదార్లు మొగ్గుచూపుతున్న పరిస్థితి ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని, యాంటీ- బ్యాక్టీరియల్, యాంటీ- వైరల్ యార్న్ తయారీ లక్ష్యంగా పరిశోధనలు నిర్వహిస్తున్నట్లు విశాక ఇండస్ట్రీస్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి.వంశీకృష్ణ తెలిపారు. త్వరలో తయారీ చేపడతామని పేర్కొన్నారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థకు సింథటిక్ యార్న్ తయారీలో రెండు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. వివిధ విభాగాల్లో సంస్థ పనితీరు, విస్తరణ కార్యకలాపాలను ఆయన 'ఈనాడు' ఇంటర్వ్యూలో వివరించారు.

# కరోనా దరిచేరని నూలు తయారీకి సన్నాహాలు..

## యాంటీ- వైరల్ యార్న్‌కు గిరాకీ

- వి-నెక్స్ట్ బోర్డుల తయారీకి కోయంబత్తూర్‌లో కొత్త ప్లాంట్

**ఈనాడు ఇంటర్వ్యూ**

**విశాక ఇండస్ట్రీస్ జాయింట్ ఎండీ**

**వంశీకృష్ణ**

ఈనాడు - హైదరాబాద్

**? 'కరోనా' సవాళ్ల మధ్య మీ సంస్థ కార్యకలాపాలు ఎలా సాగుతున్నాయి. మొదటి త్రైమాసికంలో అధిక లాభాలు నమోదు చేశారు. అదెలా సాధ్యమైంది**

మొదటి నుంచీ మా ఉత్పత్తులకు గ్రామీణ ప్రాంతాల్లో గిరాకీ అధికం. అందువల్ల లాక్‌డౌన్, లాజిస్టిక్స్ వంటి సమస్యలను తట్టుకొని నిలిచాం. టెక్స్‌టైల్స్ యార్న్ తయారీ కార్యకలాపాలపై ప్రభావం పడినప్పటికీ, వి-నెక్స్ట్ పార్టికల్ బోర్డులు, 'ఆటమ్' విద్యుత్తు పైకప్పుల విభాగాల్లో అమ్మకాలు పెరిగాయి. దీనికి తోడు వ్యయాలు తగ్గించుకున్నాం. అందువల్ల మొదటి త్రైమాసికంలో ఆదాయం తగ్గినప్పటికీ, లాభాలు పెరిగాయి. (విశాక ఇండస్ట్రీస్ ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 19% తక్కువగా రూ.285 కోట్ల టర్నోవర్‌ను నమోదు చేసింది. నికరలాభం మాత్రం 49% అధికంగా రూ.34.41 కోట్లకు పెరిగింది).

**? కొత్త ఉత్పత్తులు ఆవిష్కరించటం, సామర్థ్యాన్ని విస్తరించటం దిశగా మీ ప్రణాళికలు ఎలా ఉన్నాయి**

సమీప భవిష్యత్తులో బ్యాక్టీరియా, వైరస్ దరిచేరని వస్త్రాలకు, అటువంటి వస్త్రాలతో తయారు చేసిన వస్తువులకు గిరాకీ పెరగనుంది. అందువల్ల సరికొత్త యాంటీ- బయాటిక్, యాంటీ-వైరల్ యార్న్ తయారు చేయటానికి ప్రయత్నిస్తున్నాం. దీనిపై మేం చేపట్టిన పరిశోధనలు తుది దశలో ఉన్నాయి. త్వరలో తయారీ చేపడతాం. వి-నెక్స్ట్ పార్టికల్ బోర్డులకు గిరాకీ పెరుగుతోంది. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవటానికి కోయంబత్తూర్‌లో కొత్త ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టాం. పనులు మొదలు పెట్టాం. వచ్చే ఏడాది అక్టోబరు నాటికి ప్లాంటు నిర్మాణం పూర్తి అవుతుందని అనుకుంటున్నాం. దీనిపై రూ.70 కోట్ల వరకూ పెట్టుబడి పెడుతున్నాం. ఇళ్లు, ఆఫీసు స్థలాల నిర్మాణాన్ని చేపట్టాలనుకునే వారికి సౌలభ్యంగా ఉండేవిధంగా 'కన్‌స్ట్రక్షన్ మొబైల్ యాప్' ఒకటి తీసుకువచ్చే సన్నాహాల్లో ఉన్నాం. డిజైన్ నుంచి నిర్మాణం వరకూ... అన్ని పనుల కోసం వినియోగదార్లకు ఈ యాప్ మీద ఆధారపడవచ్చు. వచ్చే రెండు నెలల్లో దీన్ని ఆవిష్కరిస్తాం.

**? గత ఏడాది జూన్ నాటికి కంపెనీకి ఉన్న అప్పు రూ.193 కోట్లు కాగా, ఇప్పుడు అది రూ.80 కోట్లకు తగ్గింది. దీని ప్రకారం మీ కంపెనీ త్వరలో 'రుణ రహిత కంపెనీ' అవుతుందా**

కోయంబత్తూర్ ప్లాంట్‌ను సొంత నిధులతో నిర్మిస్తున్నాం. కొత్తగా అప్పు తీసుకునే అవసరం లేదు. కాకపోతే నూతన ఉత్పత్తులు, సేవలపై కసరత్తు చేస్తున్నాం. కొంత మేరకు 'వర్కింగ్ కేపిటల్' అవసరాలు ఉంటాయి. అందువల్ల ఇప్పటికిప్పుడు పూర్తిగా 'రుణ రహిత కంపెనీ' అవుతుందని చెప్పలేను. కానీ వచ్చే రెండేళ్లలో అప్పు బాగా తగ్గిపోతుంది.

**? 'ఆటమ్' విద్యుత్తు పైకప్పులు వాణిజ్య భవనాలకేనా... లేక వ్యక్తిగత ఇళ్లు, అపార్ట్‌మెంట్లకు కూడా వినియోగించవచ్చా**

విద్యుత్తు పైకప్పులతో కరెంటు బిల్లు గణనీయంగా తగ్గుతుంది. ఎటువంటి భవనాలకైనా ఇవి అనుకూలమే. చిన్న ఇళ్లకు సైతం అనువైన రీతిలో విద్యుత్తు పైకప్పులు తయారు చేస్తున్నాం. ఈ విభాగంలో ముున్ముందు ఎంతో వృద్ధి ఉంటుందని ఆశిస్తున్నాం.

**? ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి టర్నోవర్, లాభాలు ఎలా ఉండొచ్చు**

గత ఆర్థిక సంవత్సరం స్థాయిలోనే టర్నోవర్ ఉంటుంది. మొదటి త్రైమాసికం ప్రకారం చూస్తే... లాభాలు పెరిగే అవకాశం ఉంది.